RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 34 పేజీలు - 08 గురువారం 01 జనవరి 2026

## హైదరాబాద్ నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యం

### - జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** పరిశుభ్రతలో హైదరాబాద్ మహానగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో పనిచేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకు సాధించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు పరిధి విస్తరించిన క్రమంలో 300 వార్డుల నుంచి రోజుకు 9 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు. చెత్త నిర్వహణకు కొత్త డంపింగ్ యార్డుల కోసం భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తామని వివరించారు.

గ్రేటర్‌లో పారిశుద్ధ్యం సహా వివిధ అభివృద్ధి పనులు, పరిపాలన అంశాలపై సమగ్ర వివరాలు వెల్లడించిన ఆర్వీ కర్ణన్.... వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ. 3వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. అందులో లక్ష మంది.. కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నట్టు గుర్తించామన్నారు.

మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్ను నేరుగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు.


## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

### పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు

మిగతా2లో...



## ప్రళయ్ పరీక్షలు సక్సెస్

### రెండు క్షిపణులను ఒకేసారి పరీక్షించిన డీఆర్‌డీవో

**తొలి అక్షరం/న్యూఢిల్లీ: 31:** దేశీయంగా అభివృద్ధి చేసిన 'ప్రళయ్' క్షిపణికి సంబంధించి ప్రయోగ పరీక్షలు సక్సెస్ అయ్యాయి. బుధవారం ఒడిశా తీరంలో ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను, వాటి సామర్థ్యాలను విజయవంతంగా పరీక్షించారు. 'ప్రళయ్' అనేది డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన అత్యాధునిక, వ్యూహాత్మక బాలిస్టిక్ మిస్సైల్.

మిగతా2లో...

## యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు

మిగతా2లో...

## గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

### ● ఏపీ ప్రతిపాదనలను అడ్డుకుంటాం ● కేంద్రంపై ఒత్తిడితో పాటు న్యాయ పోరాటం చేస్తాం: నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ఏ రూపంలో మళ్లించినా అంగీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారమొక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి ట్రిబ్యూనల్ 80 టీఎంసీలకు అనుమతిం చిందనీ, అంతకంటే ఒక్క చుక్కనీరు ఎక్కువ తీసుకెళ్లినా ఉపేక్షించబోమని తెలిపారు. తమ ప్రభుత్వం అడ్డుకోవడం వల్లే గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ఉపసంహరించుకుందని వివరించారు. దాని స్థానంలో గోదావరి-నల్లమలసాగర్ ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించిందని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), గోదావరి

మిగతా2లో...



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం

మిగతా2లో...

## కొండాపూర్‌లో పరిశ్రమలు సిద్ధం : శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:**

మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పారులో సుమారు రూ. 1,000 కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పలు పరిశ్రమలు.. ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం సచివాలయంలో తనను కలిసిన కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు.

## జనవరి 6 వరకు అసెంబ్లీ

- నేడు కృష్ణా, గోదావరిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- 2న ఉపాధి హామీపై సభలో లఘు చర్చ



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** అసెంబ్లీ సమావేశాలు జనవరి 6 వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించి నట్టు తెలుస్తోంది. ఈ అంశంపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో స్పష్టత రాలేదు. బీఏసీ సమావేశం అనంతరం బిజినెస్‌కు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేస్తారు. అందుకు భిన్నంగా ఈసారి ఎలాంటి అధికార ప్రకటన చేయలేదు. దాంతో ఎన్ని రోజులు నిర్వహిస్తారనే అంశంపై సర్కార్ తీసుకునే నిర్ణయమే ఫైనల్ కానుంది. అధికారులు చెబుతున్న సమాచారం ప్రకారం జనవరి 6 లేదా 7 వరకు సమావేశాలు నడపనున్నట్టు తెలుస్తోంది. జనవరి 2న ఉపాది హామీపై సభలో లఘు చర్చ జరగనుంది. మహాత్మాగాంధీ ఉపాధి హామీ స్థానంలో కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ స్కీం వల్ల తెలంగాణ ఏటా రూ. 1,200 కోట్లు నష్టపోనుంది. అలాగే కార్మికుల పనిదినాలు, వేతనాలు, ఇతర అంశాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. వీబీ జీ రామ్ జీ స్కీంను రద్దు చేసి పాత చట్టానే కొనసాగించాలని

మిగతా2లో...

## ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించం

### - వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక



**తొలి అక్షరం/హైదరాబాద్, 31:** ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు

మిగతా2లో...

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

### - ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటిఆర్ ఆవేదన



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన

మిగతా2లో...

## కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

### మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి



# గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

(మొదటి పేజీ తరువాయి)

వాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యూనల్ (జీడబ్ల్యూడీటీ), పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా ఏపీ తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఒక వైపు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే న్యాయ పోరాటం చేస్తామని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాశయాల్లో 200 టీఎంసీల నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నికర జలాలు కాకుండా అదనపు జలాలపై ఆధారపడి ప్రాజెక్ట్ చేపట్టడం సరికాదన్నారు.వరద రాని సీజన్‌లో నికర జలాలను మళ్లిస్తారనీ, ఫలితంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరగుతుందని తెలిపారు. అదనపు వాటా తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏపీ తీసుకుంటున్న ప్రణాళికలు వెలుగులోకి రాగానే తక్షణమే స్పందించి జనవరి 22న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు, జూన్ 13, 16 తేదీల్లో జలశక్తితో పాటు పర్యావరణ, అటవీ శాఖలకు లేఖలు రాశామని గుర్తు చేశారు. అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కారం కాలేదనీ, గోదావరి నది యాజమాన్య బోర్డు నిబంధనలకు విరుద్ధమనీ, వరద నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ అనుమతి అవసరమని పేర్కొన్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ గతేడాది నవంబర్ 21న డీపీఆర్ టెండర్లను పిలవడంతో, తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 16, 2025న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నెం.1258/2025 దాఖలు చేసిందని తెలిపారు. గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటి హక్కులను కాపాడుకోవడమే మా ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. తాము నిర్లక్ష్యం చేస్తున్నామని ప్రతిపక్షాలు చెప్పడం అసత్యమని తెలిపారు. తెలంగాణా నీటి వాటాల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి తేల్చి చెప్పారు.

# జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ మరియు అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు మరియు హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుందనడానికి ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

# కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

**● డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రేడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

# నగరంలో మొదలైన తనిఖీలు

**● డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడికక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెకి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే పక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.

# అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర

**● అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** మినీ మేడారంగా పేరొందిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించవద్దని, రహదారికి ఇరువైపులా విద్యుత్తు ద్వీపాలు ఉండేలా చూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో మంచుదుప్పటి

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

# నేటి నుంచి రోడ్డు భద్రతా మాసోత్సవాలు : పొన్నం

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** ఈనెల 1నుంచి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒకరూ పాల్గొనాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభమైన తెలంగాణ రవాణాశాఖ జనవరి 1 నుంచి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. **తెలంగాణ టూరిజం పాలసీతో సమగ్రాభివృద్ధి : జూపల్లి** తెలంగాణ టూరిజం పాలసీ ద్వారా సమగ్రాభివృద్ధి సాధించిందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 2025లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో సాధించిన ప్రగతిని, 2026లో సాధించబోయే లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి బుధవారం ఆయన వెల్లడించారు. టూరిజం శాఖ పాలసీలో భాగంగా 2025-30ని అమల్లోకి తెచ్చామని తెలిపారు.



# ప్రళయ్ పరీక్షలు సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

ధ్వని వేగం కంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించగలదు. అంతేగాక తక్కువ ఎత్తులో ప్రయాణించి, శత్రువుల రాడార్‌లను తప్పించుకోగలదు. అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను కలిగివుంది. ఏకకాలంలో పలు లక్ష్యాలను ఛేదించేందుకు వివిధ రకాల వార్‌హెడ్స్‌ను మోసుకెళ్లటం దీని ప్రత్యేకత.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఞాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

# జనవరి 6 వరకు అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా అసెబ్లీలో తీర్మానం చేయనున్నట్టు సమాచారం.ఈ అంశంపై బీజేపీ మినహా అన్ని పార్టీల సభ్యులు అంగీకారం తెల్పే అవకాశం ఉంది. జనవరి 4న ఆదివారం కావడంతో సభ జరిగే అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో 3న గోదావరి, 5న కృష్ణా జలాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. తెలంగాణ నీటి వాటాల విషయంలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్న క్రమంలో ఏర్పాటు చేసిన శాసనసభా సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పాలమూరు-రంగారెడ్డి, పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టులపై క్యూసెక్కులు, టీఎంసీలు, అంకెలు, సంఖ్యలతో రెండు పార్టీలు అసెంబ్లీ వేదికగా నీళ్ల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నేడు ప్రజాభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

# కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి.. మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 31:** బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

# నట్టల నివారణతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల

● కంటాయపాలెం గ్రామ సర్పంచ్ రాగి సంగీత జగదీశ్వర చారి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 31:** నట్టల నివారణ మందుతో మూగ జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని కంటాయపాలెం గ్రామ సర్పంచ్ రాగి సంగీత జగదీశ్వర చారి పేర్కొన్నారు.మండలంలోని కంటాయపాలెం గ్రామంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మూగజీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ చేతుల మీదుగా మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నట్టల నివారణ మందు ద్వారా మరణాలు తగ్గి, జీవాల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. గొర్రెలు, మేకల్లో అంతర పరాన్న జీవులు, బాహ్య పరాన్న జీవులు ఉంటాయని, అవి అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే నట్టల నివారణ మందులు తాగించడం అవసరమని తెలిపారు. ఈ మందును రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి ఒకసారి ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లికొండ అశోక్, బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు సుధాకర్, నాయకులు జి. భాస్కర్ , పల్లె సర్వయ్య, పల్లె దేవమ్మ. పల్లె యాకన్న, పల్లె నరేందర్, మైబెల్లి, గోనె శ్రీను, మేడ యాకయ్య. బి.సంపత్. బి. నాగరాజు. ఇమాన్ సాబ్ , గట్టు సంపత్, లక్ష్మణ్, నాగరాజు,ముకేష్, ప్రభాకర్, సోమలింగం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్.ఎఫ్.ఐ ఆవిర్భవ దినోత్సవం

**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 31:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 56వ దినోత్సవ వేడుకలు తొర్రూరు మండల కార్యదర్శి మహేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చేగువేరా,భగత్ సింగ్ చిత్ర పటాలకు పూలతో నివాళులు అర్పించిన అనంతరం ఎస్.ఎఫ్.ఐ తొర్రూరు మండల కార్యదర్శి మహేష్ స్వాతంత్ర్య, ప్రజాస్వామ్యం, సోజలిజం లక్ష్యాలు కలిగిన జెండాని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్ హాజరై మాట్లాడుతూ 1970 డిసెంబర్ 3వ తేదీన కేరళలోని త్రివేంద్రంలో ఏడుగురితో ఏర్పాటైన ఎస్ఎఫ్ఐ సంఘం ఈరోజు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులతో సభ్యత్వం కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అని అన్నారు గత 56 సంవత్సరాలుగా విద్యారంగా సమస్యల పైన అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు విద్యార్థులందరికీ శాస్త్రీయమైన, నాణ్యమైన విద్యా విధానం అందించాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు . రాష్ట్రంలో రెండు సంవత్సరాల గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేయడం ఎద్దేవా చేశారు తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని విద్యారంగ సమస్యల పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ తొర్రూరు మండల నాయకులు సందీప్,అభి, నవ్య,కావ్య మరియు విద్యార్థినులు పాల్గొన్నారు

## రామన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన షేక్ చాంద్

**తొలి అక్షరం/రామన్నపేట, డిసెంబర్ 31:**రామన్నపేట మండల ప్రజలకు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,ముస్లిం మైనార్టీ సోదరులకు, మాజీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు షేక్ చాంద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.రాబోయే 2026 నూతన సంవత్సరం మండల ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని ఆకాంక్షించారు. గడిచిన ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, కొత్త లక్ష్యాలతో ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో పయనించాలని ఆయన కోరారు.ముఖ్యంగా రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు సామరస్యంతో, ఐకమత్యంతో మెలుగుతూ నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని కోరుకున్నారు.



# మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశం

● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తొర్రూరు మున్సిపల్ ఎన్నికల ఆరవ వార్డు ఇంచార్జి ఈదురు ఐలయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 31:** బుధవారం తొర్రూర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ఆరవ వార్డు ముఖ్య నాయకుల సన్నాక సమావేశం ఆరవ వార్డు అధ్యక్షుడు రాయిశెట్టి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వార్డు ఇన్చార్జి, పెద్ద వంగర మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పాల్గొని మట్లాడుతూ.మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో తొర్రూరు ఆరవ వార్డులో అనేక అభివృధి సంక్షేమ పథకాలు అందినయై అని తెలిపారు.200 డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లు మంజూరు చేసి పెదలకు ఇచ్చిన ఘనత వారికి దక్కుతుంది అని అన్నారు.స్మశాన వాటిక,సీసీ రోడ్స్, సైడ్ డ్రైనేజ్, విద్యుత్, ముత్యాలమ్మ గుడికి సీసీ రోడ్స్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, పనులు చేయంచిన ఘనత మన నాయకుడు దయాకర్ రావుదే అన్ని తెలిపారు.ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ్య, శ్రీరాం సుధీర్,తొర్రూరు పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు రాయిశెట్టి ఉపేందర్, వార్డు కార్యదర్శి అరుణ్ కుమార్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎనంనేని శ్రీనివాస్ రావు,మాజీ సర్పంచ్ గద్దల బిక్షపతి,సర్పంచ్ గూగులోతు పటేల్ నాయక్,మాజీ సర్పంచ్లు బానోతు సోమ్లా నాయక్, జటోతు సురేష్,మంగళపల్లి నాగరాజు, మంగళ పెల్లి వినయ్ కుమార్, గారే యాకయ్య,చిలుక మల్లేష్,మంగళపల్లి ఎల్లయ్య,అర్వపల్లి,మంగళపెల్లి సోమయ్య,గుడెల్లి దయాకర్,యం సుధాకర్, జి మల్లేష్, బందు యాకయ్య, రాయిశెట్టి యాకేందర్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్ఐ సంధ్య





**తొలి అక్షరం/ఏన్కూరు, డిసెంబర్ 31:**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకోవాలని ఏన్కూర్ ఎస్సై నారబోయిన సంధ్య కోరారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా బాధ్యతతో వ్యవహరించాలని,న్యూఇయర్ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేని వేడుకలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యానికి దారితీసే చర్యలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని సూచించారు.అర్ధరాత్రి వేళల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రధాన రహదారులు, హోటళ్లు, ఫంక్షన్ హాళ్ల వద్ద తనిఖీలు చేపడతామని తెలిపారు. ఎవరైనా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.ప్రజలందరూ సురక్షితంగా, ఆనందంగా నూతన సంవత్సరాన్ని జరుపుకోవాలని ఎస్ఐ ఆకాంక్షించారు.

## జాతీయ బీసీ సేన తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా మచ్చపోతుల వరప్రసాద్

**జాతీయ అధ్యక్షులు బర్కకృష్ణ నియామక పత్రం అందజేత**

**గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాన్ని విస్తరిస్తాం: జిల్లా అధ్యక్షుడు సదర్ శీను**




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 31:** జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా మచ్చపోతుల వరప్రసాద్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బర్క కృష్ణ మాట్లాడుతూడ బీసీ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనే లక్ష్యంతో బీసీ సేన నిరంతరం పోరాటం సాగిస్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడమే తమ ప్రధాన అజెండాగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ మాట్లాడుతూడ మచ్చపోతుల వరప్రసాద్‌కు అప్పగించిన బాధ్యతలు బీసీ ఉద్యమానికి కొత్త ఊపునిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నియామకం అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ, బీసీ వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేస్తానని, బీసీ సేన లక్ష్యాలను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు విస్తరించేలా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సుప్ప ప్రకాష్, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ జయ శ్రీకాంత్, షాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి, చౌదర్‌గూడ మండల ఉపాధ్యక్షులు అమృతం దామోదర్‌తో పాటు వివిధ గ్రామాల బీసీ సేన అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు గురుకుల విద్యార్థుల ఎంపిక



**తొలి అక్షరం/ఏన్కూరు, డిసెంబర్ 31:** జిల్లా స్థాయి ఖమ్మంలో జరిగిన గణిత టాలెంట్ టెస్ట్ లో ఏన్కూరు గురుకుల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతికి చెందిన ఎస్.కె సాయి మొగల, రోహిత్,సిహెచ్ సాత్విక్ లు ప్రథమ, ద్వితీయ, చతుర్ధ బహుమతులను సాధించారు. సిద్దిపేటలో జనవరి 6న జరిగే టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నను న్నారు.డివిజన్, జిల్లాస్థాయి లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను బుధవారం ప్రిన్సిపాల్ వేము రాజు, ఏటీపీ శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు ఎం లక్ష్మి, గణిత ఉపాధ్యాయులు సునీల్,సతీష్, చారి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమారి లు ప్రత్యేకంగా అభినందించారు.

## చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నంల





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:**రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలోఇందిరా మహిళా శక్తి మహిళా స్వయం సహాయక సంఘం అక్కా చెల్లెళ్ళకు చీరలను గ్రామ సర్పంచ్ కందిమల్ల.గోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ ఆవుల.శ్రీశైలం, వి బి కే ముత్యాల.రాణి పంపిణీ చేసినారు. వార్డు సభ్యులు పేరుమాండ్ల. నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల.నరసింహ, చల్ల.సత్యప్రకాశ్, నోముల.ప్రవీణ్, నోముల.విష్ణు, నోముల.కృష్ణ,చిప్పలపల్లి.రామచంద్రం తదితరులు ఉన్నారు..

## రామన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- బండ మధుకర్ రెడ్డి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:**రామన్నపేట మండల ప్రజలకు కొమ్మాయిగూడెం గ్రామ ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకులకు ప్రజా ప్రతినిధులకు పాత్రికేయ మిత్రులకు సోదరీమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ నూతన సంవత్సరం నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ బండ మధుకర్ రెడ్డి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రామన్నపేట

## యాదాద్రి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) దంపతులు సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు**

**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:**యాదాద్రి జిల్లా ప్రజలకురామన్నపేట మండల ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకు లకు ప్రజా ప్రతినిధులకు గౌడ సంఘం సోదరులకు పాత్రికేయ మిత్రులకు సోదరీమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ నూతన సంవత్సరం నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) దంపతులు



## మానవత్వం చాటుకున్న బండ మధుకర్ రెడ్డి

- కార్యకర్తలకు అండగా ఉంటా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటా...





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:** బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ మోటే రాజేష్ తండ్రి మోటే రాములు ఈరోజు ఉదయం పరమపదించారని తెలుసుకొని వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 ఆర్థిక సాయం ఇటీవల కాలంలో రేపాక బాలకృష్ణ సతీమణి మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించి కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటానని కొమ్మాయిగూడెం వాస్తవ్యులు రామన్నపేట బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి తెలిపినారు ఈ కార్యక్రమంలో కోమ్మాయిగూడెం బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## సొంత నిధులతో డి-40 కాలువ పూడిక తీస్తున్న సీత్యా తండ సర్పంచ్



**తొలి అక్షరం/మాడుగులపల్లి/డిసెంబర్ 31:** సర్పంచ్ ఎలక్షన్లలో సీత్యా తండా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆ గ్రామ సర్పంచ్ బుధవారం డి-40 కాల్వ పూడి పోవడంతో సుమారు లక్ష రూపాయల తన సొంత నిధులతో పూడిక తీయించడం జరిగిందని సర్పంచ్ రాయారపు ఉమారాణి వెంకన్న తెలిపారు. ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కావాలన్నా కూడా ముందు ఉండి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు,రైతులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:** రామన్నపేట మండల ప్రజలకు పల్లివాడ గ్రామ ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకులకు ప్రజా ప్రతినిధులకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పాత్రికేయ మిత్రులకు సోదరీమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ నూతన సంవత్సరం నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పలివాడ

## యువతలో సామాజిక చైతన్యం రావాలి




**తొలి అక్షరం/హనుమకొండ:** యువతలో సామాజిక చైతన్యం రావాలని వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు- పట్నం శెట్టి వీర సోమయ్య అన్నారు.జిల్లా సంఘం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఇటీవల ఎన్నికైన యువజన కమిటీ ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ లింగాయత్ సమాజం శ్రేయస్సు కోసం కృషి చేయాలన్నారు.రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు,జిల్లా సంఘం గౌరవ సలహాదారు గుండవరం విధు మౌళి ప్రసంగిస్తూ ఎంపికైన యువజన కమిటీ- మహిళా కమిటీ ప్రతినిధులు సంఘం అభివృద్ధితోపాటు సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాల పట్ల దృష్టి సారించాలని కోరారు.సంఘం మాజీ అధ్యక్షులు నానం రాజయ్య,వుప్పు భాస్కర రావులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ఈ కమిటీల వల్ల సంఘం బలోపేతం అయిందని కమిటీల ప్రతినిధులు సంఘం పటిష్టతకు దోహదపడాలని, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.యువజన కమిటీ అధ్యక్షుడు- వుప్పు శివకుమార్( సునీల్) స్పందిస్తూ అందరి సహకారంతో త్వరలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.మహిళా కమిటీ అధ్యక్షురాలు బానాల శ్రీ గౌరీ మాట్లాడుతూ రానున్న సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ ఏర్పాటు చేస్తామన్నారు.పట్నం శెట్టి ఈశ్వరయ్య,బత్తుల రాజయ్య,శైలేష్ ప్రసాద్,గౌరీ శంకర్,పెనాల సమ్మయ్య,సర్వేశ్వరరావు,వెన్న కోటేశ్వరరావు,దుర్గం సమ్మయ్య,సూరం సురేష్ బాబు,వుప్పు భాస్కర్,కంపెట గంగాధర్,ప్రభాకర్ రమేష్,రాకేష్ శర్మ,దుర్గం రాకేష్,మల్లికార్జున్,ధనుష్, రత్నగిరి నాగేందర్ తో పాటు మహిళా ప్రతినిధులు సాయం ఉష,కొలగాని శోభ,ఉప్పు రజిత,శోభ,సాధన, సమత,భాగ్యలక్ష్మి,దుర్గం అనిత పాల్గొన్నారు భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామం వార్డు సభ్యురాలిగా విజయం సాధించిన- లింగాయత్ సామాజిక వర్గానికి చెందిన అస్పతి అనూష- సదానందంలను జిల్లా సంఘం పక్షాన ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రసన్నరాబర్ట్‌లకు ఘన సన్మానం ..

- అభంగపురం మాజీ సర్పంచ్ గంగాధర్



**తొలి అక్షరం/మాడుగుల పల్లి/డిసెంబర్ 31:** మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రసన్నరాబర్ట్ దంపతులను బుధవారం తన స్వగృహం నందు అభంగపురం బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గంగాధర్ తన టీం ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సుశీల, జనార్ధన్, ఆదిరెడ్డి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## వంజరపల్లి గ్రామ సర్పంచి,మూడు వార్డులకు ఎన్నికలు నిర్వహించాలి

**తొలి అక్షరం/హనుమకొండ:** సంగెం మండలం వంజరపల్లి గ్రామస్తులు సర్పంచికి మూడు వార్డులకు ఎన్నికలు నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరండం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తుడు సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ సంగెం మండలం, వంజరపల్లి గ్రామ పంచాయతీలలో ఒక్క ఎస్టీ ఓటరు లేకపోయినను సర్పంచ్ మరియు మూడు వార్డు స్థానాలు ఎస్టీకి రిజర్వు చేయడం వలన ఈ స్థానాలకు ఎన్నికలు జరుగలేదు -2019 సం.లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా ఒక ఎస్టి ఓటరు లేకపోయినా మూడు వార్డు ఎస్టిలకు రిజర్వు చేయడం వలన 5 సంవత్సరాల కాలం ఆ వార్డులకు గ్రామపంచాయతీలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది 2019 సంవత్సరంలో రిజర్వేషన్ పై జరిగిన తప్పిదంపై ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడం కారణంగానే ఈసారి కూడా సర్పంచి మూడు వార్డులు తప్పిదంగా రిజర్వేషన్ ఎస్టీలకు చేసిన దీనిపై విచారణ జరిపి బాధ్యతలు పై చర్యలు తీసుకోవాలని వెంటనే మా గ్రామ సర్పంచి మూడు వార్డులకు ఎన్నికలు జరుపుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పొన్నాల ప్రతాప్,సిర్ల రవీందర్,నల్ల శ్రీనివాస్,కొడగాని సాంబశివరావు,రాజు రాజేందర్,సాంబయ్య ఇతరులు పాల్గొన్నారు.



## వెలమ సామాజిక వర్గానికి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు




**తొలి అక్షరం/హనుమకొండ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలమ సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు నడిపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 28న కొడంగల్ లో ఏర్పాటు చేసిన సర్పంచుల సన్మాన సభలో సీఎం రేవంత్ రెడ్డి వెలుమలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రానికి ఒక గౌరవమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలో భాగంగా ప్రత్యేకంగా నీ అవ్వ అని వ్యాఖ్యానించడం వెలమజాతిని కించపరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సర్పంచుల సన్మానానికి వెలమ సమాజ వర్గానికి ఎలాంటి సంబంధం లేదని.. సంబంధం లేని సభలో వెలమలను కించపరిచే విధంగా మాట్లాడటం హేయమైన చర్యని పేర్కొన్నారు. రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వచ్చేనెల 11న ఓసీల శక్తి నిరూపించుకోవడానికి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 30% ఉన్న ఓసీలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం సమయంలో అన్నికులాలను కలుపుకొని అభివృ ద్ధి పథంలోకి తీసుకు వెళ్తానని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి కేవలం వెలమ జాతిని కించపరిచే విధంగా మాట్లాడటం ప్రతీకార చర్యగా భావిస్తున్నామన్నారు.వెలమ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో వెలమ సామాజిక వర్గం ధర్నాలు,రాస్తారోకోలు,నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కాకుల మర్రి ప్రవీణ్ రావు,సిద్దార్ స్వామి రావు,పల్లెపాడు విద్యాసాగర్ రావు,లింగంపల్లి పాపారావు,తక్కలపల్లి అమృత రావు,గుజ్జ గోపాల్ రావు,తక్కలపల్లి బలరాం రావు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- కన్నె కంటి వెంకటేశ్వర చారి మాజీ ఎంపిటిసి మునిపంపుల



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:** రామన్నపేట మండలకు మునిపంపుల గ్రామ ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకులకు ప్రజా ప్రతినిధులకు పాత్రికేయ మిత్రులకు సోదరీమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ నూతన సంవత్సరం నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ కన్నె కంటి వెంకటేశ్వర చారి మాజీ ఎంపిటిసి మునిపంపుల బిజెపి నాయకులు రామన్నపేట

## రామన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ఆవుల లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:** రామన్నపేట మండల ప్రజలకు నీర్నంల గ్రామ ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకులకు ప్రజా ప్రతినిధులకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పాత్రికేయ మిత్రులకు సోదరీమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ నూతన సంవత్సరం నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ ఆవుల లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ నాయకులు

## ప్రజల మన్ననలు పొందితేనే గుర్తింపు: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:** ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించి ప్రజలు మన్ననలు పొందినప్పుడే గుర్తింపు ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, బుధవారం నాడు రామన్నపేట మండల డి ఈ బోయ గాలయ్య పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సత్కరించారు..



# వివాహ వార్షికోత్సవాన్ని సేవగా మార్చిన తాండ్ర విశాల

**ఎఫ్‌సీఎన్‌లో ఘనంగా తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం**

**కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 31:** మాజీ కేశంపేట్ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని తమ వివాహ వార్షికోత్సవాన్ని ఎఫ్‌సీఎన్‌లో ఆత్మీయంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎఫ్‌సీఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ గీతా, డాక్టర్ థామస్ హాజరై దంపతులను శాలువాతో సత్కరించి, ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దంపతులు చేపట్టిన అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొని అన్నదానం స్వీకరించారు. సమాజ సేవే నిజమైన వేడుక అని చాటే విధంగా ఈ అన్నదాన కార్యక్రమం అందరి మన్ననలు పొందింది. డాక్టర్ గీతా, డాక్టర్ థామస్ మాట్లాడుతూ ...వ్యక్తిగత ఆనందాన్ని సామాజిక సేవతో మేళవించడం అభినందనీయం. తాండ్ర విశాలశ్రావణ్ రెడ్డి దంపతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఎన్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి అనుబంధం మరెన్నో సంవత్సరాలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

# సర్పంచ్ వార్డ్ మెంబర్లకు ఘన సన్మానం.. బొంగరాల ప్రశాంత్



**తొలి అక్షరం/మాడుగుల పల్లి/డిసెంబర్ 31:** మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రసన్నరాబర్ట్ దంపతులను మరియు వార్డ్ మెంబర్లు బొంగర్ల మధులత చక్రపాణి , బొంగర్ల మౌనిక ఎల్లయ్య లను బుధవారం తన స్వగృహం నందు బొంగరాల ప్రశాంత్ ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ బొంగరాల బాబు , బొంగరాల ఉదయ్, బొంగరాల మధు, బొంగరాల చంటి , నకరకంటి బద్రి, నకరకంటి సంత్, ఊర శ్రవణ్, ఊర బన్నీ , జిల్లా శివ,తదితరులు పాల్గొన్నారు.

# చౌదరిగుడా మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటుకు భూమి పూజ..

- **సొంత ఖర్చులతో శాశ్వత బస్టాండ్ ఏర్పాటు చేయిస్తున్న కేకే కృష్ణ..**
- **ప్రయాణికుల కష్టాలకు చెల్లు చీటీ**



**తొలి అక్షరం/చౌదరిగుడ, డిసెంబర్ 31:** ఎర్రటి ఎండలో నిలబడి గంటల కొద్దీ ఎదురు చూసే ప్రయాణికులకు ఊరట కలిగిస్తూ బస్టాండు నిర్మించేందుకు దాత ఔదార్యంతో ముందుకు వచ్చారు.. మండల కేంద్రమైన జిల్లేడు చౌదరిగుడాలో ఈ బస్టాండును నిర్మిస్తున్న ఆ దాత పేరు కేకే కృష్ణ. కాంగ్రెస్ పార్టీ నాయకుడైన కేకే కృష్ణ రియల్ ఎస్టేట్ వ్యాపారాలలో కూడా ముందున్నాడు. చౌదరిగుడా మండల కేంద్రం అయినప్పటికీ ఇక్కడ కనీసం బస్టాండు ఏర్పాటు కూడా లేదు. రహదారులపైకే బస్సులు వస్తాయి. ఆ బస్సుల కోసం గంటలకొద్దీ ప్రయాణికులు ఎండలో పడిగాపులు పడవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో బస్టాండ్ నిర్మిస్తానని గతంలో హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ నెరవేరకపోవడంతో కేకే కృష్ణ ముందుకు వచ్చి శాశ్వత బస్టాండ్ ను ఏర్పాటు చేస్తున్నారు. సొంత ఖర్చులతో ఈ శాశ్వత బస్టాండ్ నిర్మాణం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా పంచాయతీ భవన నిర్మాణానికి కూడా ముందు రేకుల షెడ్డు ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు దీనిని కొనసాగిస్తామని వెల్లడించారు. కేకే కృష్ణ ఔదార్యం పట్ల మండల ప్రజలు, మహిళలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. కేకే కృష్ణ పెద్దమనసుతో రంగంలోకి దిగి శాశ్వత బస్టాండ్ ఏర్పాటుకు సొంత నిధులతో ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని సర్పంచ్ శ్వేతా చంద్రబాబు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ భవనం లేకపోవడం పై స్పందిస్తూ ప్రజలకు అధికారులకు అందుబాటులో ఉండేందుకు పాలన కోసం ప్రభుత్వ భవనం నిర్మాణం అయ్యేంతవరకు రేకులతో కూడిన తాత్కాలిక భువన ఏర్పాటును చేస్తామని కేకే హామీ ఇచ్చారనీ కేకే కృష్ణ ఔదార్యాన్ని పలువురు ప్రశంసించారు. కృష్ణయ్య రంగంలోకి దూకితే ఎదురింకా లేదు ఆ సింహానికి అంటూ ఆ కిక్కే వేరని మండల ప్రజలు అనుకుంటున్నారు.



# నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటా ప్రజా సమస్యలపై పోరాడుతా...

- **ఓటు వేసిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు**
- **గుండెపూడి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**
- **గడ్డం ఉప్పిరెడ్డి టిఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపసర్పంచ్**




**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 31:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం, గుండెపూడి గ్రామ ప్రజలకు మరియు మండల పరిసర ప్రాంత ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకులకు ప్రజా ప్రతినిధులకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పాత్రికేయ మిత్రులకు సోదరీమణులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు ఈ నూతన సంవత్సరం నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గుండెపూడి ఉప సర్పంచ్ అభ్యర్థిగా మద్దతుగా నిలిచి ఓటు వేసిన ప్రతి వ్యక్తికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ మాజీ శాసనసభ్యులు రెడ్యా నాయక్ ఆశీస్సులతో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలుపుతూ మీ గడ్డం ఉప్పిరెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ అభ్యర్థి

# సేవ దంపతులు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డిలకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందనలు**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 31:** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాస కార్యాలయం బుధవారం సామాజిక సేవప్రదాత కేశంపేట్ మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి లకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తమ 21వ వివాహ వార్షికోత్సవాన్ని ఎమ్మెల్యే సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ...బంధం అంటే మాటల్లో కాదు. బాధ్యతల్లో కనిపించాలి. ఇరవై ఒకేళ్ల ప్రయాణంలో అన్యోన్యాన్ని నిలుపుకుంటూ సామాజిక సేవ దంపతులు నేటి యువతకు ఆదర్శనీయమని అభినందించారు. విజయాల కంటే విలువలే పెద్దవి అటువంటి విలువలు ప్రజలలో సంపాదించుకున్నారని గుర్తు చేశారు. పదవి ఉన్నా లేకున్నా , నిస్వార్థంతో ప్రజల మధ్యలోనే ప్రజల కష్టాలను తీరుస్తూ.... అభయదాయకుడిగా వెలుగొందారని కొనియాడారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే దీవించారు. ఈ వేడుకకు హాజరైన స్థానిక జర్నలిస్టు కె.పి.పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు రాఘవేందర్ గౌడ్,శరత్ తదితరులు ఈ దంపతులను అభినందిస్తూ, వారి అనుబంధం మరెన్నో సంవత్సరాలు ఇలాగే నిలవాలని ఆకాంక్షించారు.

# అడ్వాన్స్ హ్యాపీ న్యూఇయర్

- **రామన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**
- **కేటీఆర్ గారికి శ్రీవారి ప్రసాదాన్ని అందచేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 31:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నిన్న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. అలాగే నూతనంగా ఎన్నుకోబడిన వీర్లపల్లి సర్పంచ్ పాండు తదితరులు కూడా కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

# మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ




**తొలి అక్షరం/నందిగామ, డిసెంబర్ 31:** మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పథకాన్ని అమలు చేస్తోందని నర్సప్పగూడ గ్రామ సర్పంచ్ కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ తెలిపారు. గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షుడు కుడిచెర్ల యాదగిరి, కార్యదర్శి నిరటి అశోక్ ఆధ్వర్యంలో అక్కమ్మ చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం మత్స్యవృత్తిదారులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. చేపల పెంపకాన్ని వృత్తిగా చేసుకుంటున్న ముదిరాజ్, బెస్త, గంగపుత్రులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధి కోసమే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామంలోని మత్స్యకారులు స్వావలంబన సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అప్పల సిద్ధయ్య, పాలకవర్గ సభ్యులు మహేందర్, రాఘవేందర్, చందనయ్య, నరసింహులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్, రవీందర్, ఎల్లయ్య, వెంకటేష్, యాదయ్యతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం**




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:** రామన్నపేట మండల ప్రజలకు ఇంద్రపాల నగరం గ్రామ ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకులకు ప్రజా ప్రతినిధులకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పాత్రికేయ మిత్రులకు సోదరీమణులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు ఈ నూతన సంవత్సరం నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

**- 28 డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్**



**తొలి అక్షరం/హనుమకొండ:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వ ర్యంలో 28 డివిజన్ లోని పారిశుద్ధ్య కార్మికులకు చలి కోట్లతో పాటు తమ సొంత ఖర్చులతో మంకీ క్యాపు లను కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించి చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బల్దియా వారు చలి కోట్లను,మంకీ క్యాపు లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ సానిటరి ఇన్స్పెక్టర్,జవాన్లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటాఓటు వేసిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు

- **రామన్నపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**
- **మిరియాల మల్లేష్ టిఆర్ఎస్ నాయకులు రామన్నపేట**

**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 31:** రామన్నపేట మండల ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు వివిధ శాఖల అధికారులకు వివిధ పార్టీల నాయకులకు ప్రజా ప్రతినిధులకు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పాత్రికేయ మిత్రులకు సోదరీమ ణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ నూతన సంవత్స రం నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రామన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా మద్దతుగా నిలిచి ఓటు వేసిన ప్రతి వ్యక్తికి మనస్ఫూ ర్తిగా కృతజ్ఞతలు పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజాక్షే త్రంలో ఉంటూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగ య్య ఆశీస్సులతో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలుపు తూ మీ మిరియాల మల్లేష్ టిఆర్ఎస్ నాయకులు రామన్నపేట



# షాద్ నగర్ ఇక పటిష్ట రక్షణ వలయం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**డిప్యూటీ కమిషనరేట్ ఏర్పాటుతో పలు మార్పులు..**
**నేరాల నిరోధణకు పూర్తి అవకాశం..**
**కేశంపేట కూడా షాద్ నగర్ పరిధిలోనే మీడియా**
**సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టికరణ**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 31:** షాద్ నగర్ నియోజకవర్గ ప్రాంతం ఇక పటిష్టమైన రక్షణ వలయంగా మారబోతుందని, డిప్యూటీ కమిషనరేట్ ఏర్పాటుతో పలు మార్పులు సంభవించనున్నాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మార్పు కారణంగా నేరాల నిరోధానికి పూర్తి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఇప్పటిదాకా శంషాబాద్ పరిధిలో ఉన్న నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ మండలాలు షాద్ నగర్ పరిధిలోకే వస్తాయన్నారు. దీనివల్ల అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దూరం అవుతాయని వెల్లడించారు. అదేవిధంగా కేశంపేట మండలం ఆమనగల్ ఏసీబీ పరిధిలోకి వెళ్లినట్లుగా ప్రచారం జరిగిందని, ఇది వాస్తవం కాదని అన్నారు. మొదట పోలీసు శాఖ ఆ విధంగా రూట్ మ్యాప్ ఏర్పాటు చేసినప్పటికీ తాను అభ్యంతరం చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేశంపేట కూడా షాద్ నగర్ కమిషనరేట్ పరిధిలోకి వస్తుందని వెల్లడించారు. దీనివల్ల పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి విలువైన సేవలు అందిస్తారని ఆయన స్పష్టం చేశారు.షాద్ నగర్ పారిశ్రామిక ప్రాంతంగా, వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెంది ఉండటం వల్ల నేరాలకు అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అదేవిధంగా 44వ నెంబరు జాతీయ రహదారి ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాలకు కూడా ఆస్కారం ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ మరింత పటిష్టం కావడం వల్ల నేరాలను, ఘోరాలను నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాన్ని నేరాలకు దూరంగా ప్రశాంతంగా ఉంచడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అంతకుముందు మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, అదేవిధంగా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, సర్పంచులు అఖిల్, భాస్కర్ గౌడ్, కేశంపేట సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యేకు కేశంపేట మండలం సంబంధించిన వినతి



పత్రాన్ని సమర్పించారు అయితే ఎమ్మెల్యే ముందుగానే ఈ సమస్యకు పరిష్కారం చేయడం విశేషం. థాంక్యూ శంకరన్నా.. తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తమ మనసులో ఉన్న సమస్యను తాము అడగకముందే తీర్చి ఊరట కలిగించారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల, శ్రవణ్ రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. కేశంపేట మండలం ఆమనగల్ ఏసిపి పరిధిలోకి వెళుతుందన్న వార్త ప్రచారంలోకి రావడంతో దీనివల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, ఈ ప్రయత్నాన్ని ఆపాలని చెప్పేందుకు వారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలుసుకున్నారు. అయితే అంతకుముందే ఎమ్మెల్యే పోలీస్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు చెప్పడంతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే శంకర్ తాండ్ర విశాల, శ్రవణ్ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. అలాగే మీడియా ప్రతినిధులు కూడా వారిని శాలువాలతో సత్కరించి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# కొందుర్గు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**గంగన్న గూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ విక్రమ్ రెడ్డి**

**తొలి అక్షరం/కొందుర్గు, డిసెంబర్ 31:** కొందుర్గు మండల గంగన్న గూడ గ్రామ పంచాయతీ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,ముస్లిం మైనార్టీ సోదరులకు,గంగన్న గూడ సర్పంచ్ విక్రం రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.రాబోయే 2026 నూతన సంవత్సరం మండల ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని ఆకాంక్షించారు. గడిచిన ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, కొత్త లక్ష్యాలతో ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో పయనించాలని ఆయన కోరారు.ముఖ్యంగా రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొందుర్గు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ముఖ్యంగా గంగన్న గూడ గ్రామ ప్రజలకు, వర్గాల ప్రజలు సామరస్యంతో, ఐకమత్యంతో మెలుగుతూ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకోవాలని గంగన్న గూడ సర్పంచ్ విక్రమ్ రెడ్డి ఆకాంక్షించారు.



# షాద్ నగర్‌లో రేపు సర్పంచులకు సన్మానం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి**
**రేపు ఉదయం 10 గంటలకు కుంట్ల రామ్ రెడ్డి గార్డెన్లో సమావేశం**
**నియోజకవర్గంలోని అన్ని మండలాలు చెందిన సర్పంచులు హాజరుకావాలని పిలుపు**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 31:** షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు సర్పంచులు ఉప సర్పంచిలకు పార్టీ తరఫున సన్మాన కార్యక్రమం చేపట్టబోతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని కుంట్ల రామ్ రెడ్డి గార్డెన్ లో ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీకి చెందిన అందరు సర్పంచులకు, ఉపసర్పంచులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని సర్పంచులు జయప్రదం చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని ఫరూక్ నగర్, కొత్తూరు, కొందుర్గు, కేశంపేట, నందిగామ, చౌదరి గూడ మండలాల్లోని ఆయా గ్రామాలలో ఇటీవల గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు అందరికీ పార్టీ తరఫున సన్మాన సత్కార కార్యక్రమాలు ఉంటాయని సర్పంచులు అందరు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీకి ఎంతో పేరు తెచ్చిన సర్పంచులకు ఉపసర్పంచులకు ఇతరులకు పార్టీ ఇలవేల రుణపడి ఉంటుందని వారి సేవలను గుర్తించి వారికి గెలిచినందుకు సన్మానం కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో ఆయన సమావేశమై కార్యక్రమం నిర్వహణ సంబంధించి ఆయన చర్చలు జరిపారు.

# విద్యార్థులు సరైన ప్రణాళికతో లక్ష్యాలను సాధించాలి

**● శ్రీ కాకతీయ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ● ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం**







**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 31:** విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తు కోసం చదువులో, ఇతర రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ లక్ష్యాలను చేరుకోవాలని షాదనగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సూచించారు. షాద్ నగర్ పట్టణంలోని శ్రీ కాకతీయ హై స్కూల్ లో పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చిన్నప్పటినుంచి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. చెడు మార్గాలకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశలో దారి తప్పితే జీవితం నాశనమవుతుందని, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. సరైన ప్రణాళికతో లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను ఆయన జ్ఞాపికలతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ని శాలువాతో సన్మానించి జ్ఞాపిక బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప

**వివాహ వార్షికోత్సవం సందర్భంగా మాజీ జెడ్పీటీసీ దంపతుల ప్రత్యేక పూజా కార్యక్రమం**
**శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో స్వాములకు అన్నవితరణ కార్యక్రమం**
**హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 31:** కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతుల 21వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోనిశివ మారుతీ గీత అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమశీ ఏర్పాటు చేశారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ శివ మారుతీ గీతా దేవాలయం అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, రాయికల్ శ్రీను, శ్రీదర్ రెడ్డి, జంగ నర్సింహులు, రేటికల్ నందీశ్వర్, అనసూయమ్మ, దాస కృష్ణయ్య, వెంకటేష్ గౌడ్ స్వామి, కోటిలింగం గౌడ్ స్వామి,మార్గం రాజేష్, గోలేపు రాఘువేందర్, తొండుపల్లి శ్రీ చరణ్ రెడ్డి, దిలీప్, గంగమోని సత్తయ్య, శ్రీధర్ రెడ్డి, నవీన్, రమేష్, మహేష్ గౌడ్, ప్రకాష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# తొలి అక్షరం సంకల్పం..

# సామాజిక వికాసం

- వార్తల్లో వాడి..విశ్లేషణలో వేడి.. మీ ‘తొలి అక్షరం‘
- పాఠకులే మా బలం
- నూతన సంవత్సర శుభాకాంక్షలు
- తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్31:** కాలం కదిలే కొద్దీ అనుభవాలు పాతాలవుతాయి గడిచిన ఏడాది జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, సరికొత్త ఆశయాలతో ఆశావహ దృక్పథంతో 2026 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం. ఈ శుభ సందర్భంలో ‘తొలి అక్షరం‘ తెలుగు దినపత్రిక తరపున మా ప్రియతమ పాఠకులకు,రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు. **పాఠకులే మా బలం:** పత్రికారంగంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నా, అక్షరాన్నే ఆయుధంగా చేసుకుని మేము సాగిస్తున్న ప్రయాణానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న వారు మా పాఠకులు.మీ నమ్మకమే మాకు బలం.వార్తల్లో నిజాయితీని, విశ్లేషణలో నిష్పక్షపాతాన్ని కోరుకునే మీ ఆదరణతో ‘తొలి అక్షరం‘ ప్రజల గొంతుకగా నిలిచింది. ఈ కొత్త ఏడాదిలో కూడా ప్రజా పక్షపాతిగా మరింత బాధ్యతతో మీ ముందుకు వస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. **ప్రభుత్వానికి విజ్ఞప్తి:**నూతన సంవత్సరంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తూ, రాష్ట్ర ప్రగతికి మరిన్ని బాటలు వేయాలని కోరుకుంటున్నాం. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికా రంగాన్ని,పాత్రికేయుల సంక్షేమాన్ని ప్రభుత్వం సానుకూల దృక్పథంతో చూడాలని ఆశిస్తున్నాం. **మా సంకల్పం:** వార్త అంటే కేవలం సమాచారం మాత్రమే కాదు.అది ఒక సామాజిక మార్పుకు నాంది కావాలి. ‘తొలి అక్షరం‘ దినపత్రిక ఎల్లప్పుడూ మూడు సూత్రాలకు కట్టుబడి ఉంటుంది. **నిజం వైపు:** ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా వాస్తవాలను వెలికితీయడం. **ప్రజల వైపు:** బాధితుల గొంతుకగా మారి న్యాయం కోసం పోరాడటం. **ప్రగతి వైపు:** సమాజ హితం కోరే విశ్లేషణలతో ప్రజలను చైతన్యపరచడం. మార్పు మన అక్షరం నుండే మొదలవ్వాలి ఆ మార్పు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి. ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలను నింపాలని ప్రతి ఇంటా నవ్వులు పూయాలని మనసారా కోరుకుంటున్నాను.

**- ప్రేమతో పస్తం సైదులు (ఎడిటర్)**
**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**



పస్తం సైదులు (ఎడిటర్)
తొలి అక్షరం తెలుగు దినపత్రిక

# శ్రీలంకను వైట్ వాష్ చేసిన టీమిండియా







శ్రీలంక మహిళల జట్టుతో జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లోనూ భారత్ ఘన విజయం సాధించింది. తిరువనంతపురంలోని గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ ఉత్కంఠ పోరులో.. భారత మహిళల జట్టు 15 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది. ఈ విజయంతో సిరీస్‌ను భారత్ 5-0తో ముగించింది. తద్వారా లంకను వైట్ వాష్ చేసింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకోవడంతో భారత్ మొదట బ్యాటింగ్‌కి దిగింది. నిరీ?త 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (68బీ 43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) సూపర్ ఇన్నింగ్స్ ఆడగా.. ఆమెకు తోడుగా అమన్‌జోత్ కౌర్ (21) నిలకడగా ఆడింది. ఇక ఇన్నింగ్స్ చివర్లో అరుంధతి రెడ్డి (27 నాటౌట్‌బీ 11 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ చమరి అటపట్టు (2) త్వరగానే పెవిలియన్ చేరింది. అయితే హసిని పెరీరా (65బీ 42 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్), ఇమేషా దులారి (50బీ 39 బంతుల్లో 8 ఫోర్లు) రెండో వికెట్‌కు 79 పరుగులు జోడించి భారత్‌ను భయపెట్టారు. వీరిద్దరూ అర్ధసెంచరీలతో రాణించినా.. కీలక సమయంలో భారత బౌలర్లు పుంజుకున్నారు. వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ శ్రీలంక ఇన్నింగ్స్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. నిరీ?త 20 ఓవర్లలో శ్రీలంక 7 వికెట్లు కోల్పోయి 160 పరుగులే చేయగలిగింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ, అరుంధతి రెడ్డి, స్నేహ రాణా, వైష?వి శర్మ, శ్రీ చరణి, అమన్‌జోత్ కౌర్ తలో వికెట్ తీసి సమిష్టిగా రాణించారు. ఈ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో శ్రీలంక జట్టు ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయింది. ఆడిన అన్ని మ్యాచ్ ల్లోనూ హర్మన్ ప్రీత్ సేన పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది.

# 2026లో భారత జట్టు చాలా బిజీ షెడ్యూల్

భారత పురుషుల క్రికెట్ జట్టు షెడ్యూల్ 2026లో చాలా బిజీగా ఉండబోతోంది. వచ్చే ఏడాది క్యాలెండర్‌లో ప్రతిష్టాత్మక టోర్నీలు ఆడనున్న టీమ్?ఇండియాకు కీలకం కానుంది. ఒకవైపు, భారత్ ఆతిథ్యమిచ్చే టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. మరోవైపు, ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి సంపాదించుకోవడం ఇప్పుడు భారత జట్టు ముందున్న అతిపెద్ద సవాల్ మారింది. ముఖ్యంగా సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన పరాజయం భారత టెస్ట్ చరిత్రలోనే ఘోరమైన ఓటమిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో 2026లో జరిగే టెస్ట్ సిరీస్‌లు భారత జట్టుకు పరీక్షగా మారనున్నాయి. అఫ్ఘనిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనల్లో టెస్టులు ఆడనుంది. ఈ క్రమంలో భారత్ తిరిగి ప్రపంచ టెస్ట్ క్రికెట్‌లో తన స్థానం నిలబెట్టుకోగలదా? వైట్‌బాల్ క్రికెట్‌లో 2025లో భారత్ ఆధిపత్యం చలాయించింది. చాంపియన్స్ ట్రోఫీ విజయంతో పాటు, టీ20లో నెంబర్ 1 జట్టుగా భారత్ నిలిచింది. నూతన సంవత్సర ఆరంభంలోనే న్యూజిలాండ్‌తో భారత్ వన్డేలు, టీ20 సిరీస్‌లను ఆడనుంది. ఈ పర్యటనలో మొత్తం 3 వన్డేలు, 5 టీ20లు జరుగుతాయి.భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరుగుతుంది. గ్రూప్-ఏలో ఉన్న భారత్ తన లీగ్ మ్యాచ్‌లను కింది తేదీల్లో ఆడనుంది.వచ్చే ఏడాది టీమ్?ఇండియా దాదాపు 5 టెస్టులు, 18 వన్డేలు, 20 పైగా టీ20లు




(ఆసియా క్రీడలు, వరల్డ్ కప్‌తో కలిపి) ఆడనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడనున్నారు. వీరిద్దరు టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించినందున వన్డేల్లోనే ఆడతారు. కాబట్టి 2026లో ఈ ఇద్దరు లెజెండ్స్ 12 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మైదానంలో అడుగుపెట్టనున్నారు. అయితే 2026లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. 2026వ సంవత్సరంలో భారత మహిళల క్రికెట్ జట్టు ఫుల్ బిజీగా ఉండనుంది. భారత మహిళల జట్టు ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ పర్యటనలో అన్ని ఫార్మాట్లలో మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 ప్రపంచకప్ ముగిసిన వెంటనే, భారత్, ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య లార్డ్స్ మైదానంలో తొలిసారిగా ఒక టెస్ట్ మ్యాచ్ జరగనుంది. జూలై 10న ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరిగే 20వ ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు పాల్గొంటుంది. గత ఎడిషన్‌లో గెలిచిన స్వర? పతకాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా టీమ్?ఇండియా బరిలోకి దిగుతుంది.


# పాకిస్తాన్ క్రికెటర్లకు చేదు అనుభవం..

2007లో జరిగిన తొలి టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ చేతిలో పాకిస్తాన్ ఓడిపోయింది. 2 ఏళ్ల తర్వాత పాక్ జట్టు ఎలాగైనా కప్ కొట్టాలని మరోసారి ఫైనల్ చేరింది. పాకిస్థాన్ జట్టు 2009 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించి చరిత్ర సృష్టించింది. పాకిస్థాన్ తొలిసారి టీ2 ఛాంపియన్‌గా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్ నెగ్గిన రెండో జట్టుగా నిలిచింది. అయితే, ఆ తర్వాత పొట్టి ప్రపంచ విజేత జట్టు మోసపోయిందనే విషయం మీకు తెలుసా.. తమకు జరిగిన మోసం గురించి పాక్ మాజీ క్రికెటర్ సయీద్ అజ్మల్ తాజాగా వెల్లడించారు. సయీద్ అజ్మల్ఒ క మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 2009 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత పాకిస్థాన్ అప్పటి ప్రధాని విజేత పాకిస్తాన్ జట్టులోని ప్రతి ఆటగాడికి 25 లక్షల రూపాయల చెక్కులు ఇచ్చారట. కానీ ఆ చెక్కులు బౌన్స్ అవ్వడంతో పాక్ ప్లేయర్లు ఎవరికీ ఒక్క రూపాయి కూడా దక్కలేదని సంచలన విషయాన్ని వెల్లడించాడు. ఒక పాకిస్థానీ యూట్యూబ్ ఛానెల్‌లో అతిథిగా పాల్గొన్న సయీద్ అజ్మల్ పొట్టి ప్రపంచ కప్ విజేతగా నిలిచాక తమకు ఎదురైన చేదు అనుభవాన్ని వివరించాడు. "మేము 2009 టీ20 వరల్డ్ కప్ గెలిచి పాక్ తిరిగి వచ్చినప్పుడు, మాకు డబ్బు రాలేదు. ఎందుకంటే మేము ఆ తర్వాత శ్రీలంకలో





# కోమాలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్

**సిడ్నీ:** ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డామియన్ మార్టిన్(ఋఎఱవఎ మీఋతీఎఱ).. కోమాలోకి వెళ్లారు. 54 ఏళ్ల వయసున్న ఆ మాజీ బ్యాటర్.. బాక్సింగ్ డే రోజున కోమాలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. మెనింజిటిస్ వ్యాధితో బాధపడుతున్న అతను క్వీన్స్‌ల్యాండ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ అయిన డామియన్ మార్టిన్ ఆస్ట్రేలియా జాతీయ జట్టు తరపున 67 టెస్టులు, 208 వన్డేలు ఆడాడు. ప్రస్తుతం డేమియన్ మార్టిన్‌కు ఇండ్యూస్డ్ కోమా పద్ధతిలో చికిత్స అందిస్తున్నారు. ఆసీస్ మాజీ క్రికెటర్లు సోషల్ మీడియాలో రియాక్ట్ అవుతున్నారు. మార్టిన్‌కు అత్యుత్తమ చికిత్స అందిస్తున్నారని, ఫ్యామిలీ ధైర్యంగా ఉండాలని ఆడమ్ గిల్‌క్రిస్ట్ తెలిపారు. 1992 నుంచి 2006 మధ్య కాలంలో ఆస్ట్రేలియా తరపున డామియన్ మార్టిన్ 67 టెస్టులు ఆడాడు. 2000 సంవత్సరంలో ఆరేళ్ల గ్యాప్ తర్వాత అతన్ని మళ్లీ జట్టులోకి తీసుకున్నారు. స్టీవ్ వా నేతృత్వంలోని ఆసీస్ జట్టులో అతను కీలక బ్యాటర్‌గా కొనసాగాడు. 2006 యాషెస్ సిరీస్ మధ్యలో అతను అకస్మాత్తుగా రిటైర్ అయ్యాడు. టెస్టుల్లో అతను 46 సగటుతో 4406 పరుగులు చేశాడు. దీంట్లో 13 సెంచరీలు ఉన్నాయి. 2003లో ఆస్ట్రేలియా వన్డే వరల్డ్‌కప్ గెలిచింది. ఆ జట్టులో మార్టిన్ ఉన్నాడు. ఇండియాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మార్టిన్ 88 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. రికీ పాంటింగ్‌తో కలిసి 234 రన్స్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వన్డేల్లో డామియన్ మార్టిన్ 40 సగటుతో 5346 రన్స్ చేశాడు. దీంట్లో అయిదు సెంచరీలు ఉన్నాయి.



# చేతిలో బీరు బాటిల్‌తో.. గోవా రోడ్లపై సారా టెండూల్కర్..

భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ (కుమార్తె సారా టెండూల్కర్ ప్రస్తుతం గోవా వెకేషన్‌లో ఉన్నారు. తన ఫ్రెండ్స్‌తో కలిసి గోవా ట్రిప్‌కు వెళ్లిన సారా.. హాలిడేను ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సారా టెండూల్కర్‌కు చెందిన ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది.తన ఫ్రెండ్స్‌తో గోవా వీధుల్లో చక్కర్లు కొడుతున్న సారాను చూసిన నెటిజన్లు, అభిమానులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అయితే, ఆ సమయంలో సారా చేతుల్లో బీర్ బాటిల్ (దీవవతీ దీశ్రీశ్రీవ) ఉండటం గమనార్హం. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై అభిమానులు, నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. కొందరు పబ్లిక్‌గా బీరు బాటిల్‌తో సారా కనిపించడం పట్ల విమర్శలు గుప్పించగా.. మరికొందరు సారాకు అనుకూలంగా కామెంట్స్ చేస్తున్నారు.



# ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు !

మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది.లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిఫ్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెలి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా





ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

# అమరావతికి భూములిచ్చిన రైతుల్లో ఆందోళన

**• కొత్తగా మళ్లీ ల్యాండ్ పూలింగ్‌కు రంగం సిద్ధం**

**అమరావతి,డిసెంబర్31:** అమరావతి రైతుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. త్రిసభ్య కమిటీ తరచూ సమావేశం అవుతున్నా వారి సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రైతులకు ఇవ్వాల్సిన ప్లాలట్లను, నష్టపరిహారం విషయంలో మాటలతో సరిపెడు తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పాత వ్యవహారాలనే పక్కన పెట్టి కొత్తగా మళ్లీ పూలింగ్ చేపట్టే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది



కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడి–లేమ్లలెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే ప్రభుత్వం చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో జరగడం లేదన్న ఆరోపణలను మంత్రి నారాయణ పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి పెమ్మసాని కూడా రైతుల ప్లాట్ల సమస్యలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

# ఆగని యూరియా కష్టాలు




**• చల్లటి చలిలో క్యూలైన్లు**

**వరంగల్,డిసెంబర్31:**యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.

# యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు




**హైదరాబాద్ ,ఖమ్మంలో కేసులు నమోదు**

**హైదరాబాద్,డిసెంబర్31:**యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.